ఏటీసీ సెంటర్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

ఏటీసీ సెంటర్‌లో పర్యటిస్తున్న ప్రిన్సిపాల్ సెక్రటరీ సంజయ్‌కుమార్

- లేబర్ ఎంప్లాయిమెంట్ రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రటరీ సంజయ్‌కుమార్

జ్యోతినగర్(రామగుండం), ఫిబ్రవరి 10: యువతకు ఉపాధి శిక్షణ అందిచేందుకు చేపట్టిన ఏటీసీ(అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని లేబర్ ఎంప్లాయిమెంట్ రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రటరీ సంజయ్‌కుమార్ అన్నారు. సోమవారం జిల్లాకు వచ్చిన ఆయన కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి రామగుండంలోని ఐటీఐ సెంటర్ ప్రాంగణంలో ఏటీసీ భవన నిర్మాణ పనులను పరిశీలించారు.అనంతరం ప్రిన్సిపాల్ సెక్రటరీ సెంటర్ ప్రాంగణంలో మొక్క నాటారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, ఐటీఐ ప్రిన్సిపాల్, వివి శాఖల సిబ్బంది ఉన్నారు.

శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించాలి: డీఈవో

పెద్దపల్లి కమాన్, ఫిబ్రవరి 10 : విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక అంశాలపై అభిరుచిని పెంపొందించుకుని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చాటాలని డీఈవో డీ మాధవి పేర్కొన్నారు. పెద్దపల్లి జడ్పీహెచ్ఎస్ (బాలికల)లో ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ (ఎఫ్‌పీఎస్‌టీ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ (ఆన్‌లైన్) టెస్టులో 42 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్టుకు ఎంపికైనట్లు డీఈవో తెలిపారు. కమాన్‌పూర్ మండలం జూలపల్లి జడ్పీహెచ్ఎస్ పదో తరగతి విద్యార్థి వి. శ్రీవరుణ్ (ప్రథమ)లో, ఎఫ్‌సీఐ జడ్పీ హెచ్ఎస్ పదో తరగతి విద్యార్థి టి. సర్వేష్ (ద్వితీయ)లో, రామగిరి కేజీబీవీ పదో తరగతి విద్యార్థి పి. సింధూజ (తృతీయ స్థానం)లో నిలిచినట్లు వివరించారు. వీరికి డీఈవో జ్ఞాపికలు, ప్రశంసపత్రాలు అందజేసి అభినందించారు. జిల్లా అధ్యక్షుడు కె. సురేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్‌రావు, హెచ్ఎం టి. అరుణ, జిల్లా సైన్స్ అధికారి బీ రవినందన్‌రావు, ఉపాధ్యాయులు కే శ్రీనివాస్, పి. శ్రీధర్, ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రాలు అందజేస్తున్న డీఈవో మాధవి, అధికారులు

ప్రారంభోత్సవానికే పరిమితం

- ఏడాదైనా అందుబాటులోకి రాని పల్లె దవాఖాన
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు
- లక్షలాది రూపాయలు వృథా చేశారంటూ విమర్శలు

చిల్లపల్లిలోని పల్లె దవాఖాన

మంథని మండలంలోని చిల్లపల్లి గ్రామం లో నిర్మించిన ఈ పల్లె దవాఖానా భవనం ఎలాంటి ఉపయోగం లేకుండా ఉంది. చిల్లపల్లితో పాటుగా చుట్టుపక్కల గ్రామాలైన దుబ్బపల్లి, బెస్తపల్లి, సిరిపురం తదితర గ్రామాల ప్రజలకు ఇక్కడి నుంచే వైద్యం అందించాల్సి ఉన్నా ఇప్పటి వరకు దీని గురించి పట్టించుకున్న నాథుడే లేడు. ప్రజలకు ఉచిత వైద్యంగా మంచి వైద్యం అందించాలనే లక్ష్యంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో భవనం నిర్మించారు. అనంతరం ప్రభుత్వం మారడంతో అధికారికంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారులు భవనాన్ని ప్రారంభించారు.భవనాన్ని ప్రారంభించి ఏడాదైన ఇప్పటి వరకు ఆ దవాఖానకు కరెంటు, నీటి సరఫరా అందుబాటులో లేక పోవడంతో ప్రజలు, ఇటు వైద్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్ప టి వరకు ఈ భవనానికి కరెంటు, వాటర్ సప్లై లేక పోవడంతో అలంకారప్రాయంగానే మిగిలింది. ఇప్పటికైన అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పల్లె దవాఖానకు కరెంటు, వాటర్ సప్లై అందించి ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చూడాలని సమీప గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

వైద్య సేవలు ప్రారంభించలేదు..

చిల్లపల్లిలో నిర్మించిన పల్లె దవఖాన భవన నిర్మాణ పనులు పూర్తయినప్పటికీ కరెంటు, నీటి సౌకర్యం కల్పించలేదు. కాంట్రాక్టర్‌కు నిధులు రాలేదనే కారణంతో కరెంటు, నీటి సౌకర్యం కల్పించకుండా వైద్యశాఖకు భవనాన్ని అప్పగించలేదు. ఇప్పటికే సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులు పూర్తి చేసి భవనాన్ని అప్పగించాలని సూచించాం. త్వరలోనే భవనాన్ని అందుబాటులోకి తీసుకవచ్చి ప్రజలకు వైద్య సేవలు అందేలా చూస్తాం.

అన్న ప్రసన్న కుమారి, డీఎంహెచ్‌వో

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ప్రజలకు అండగా ఉంటాం.. బెదిరిస్తే భయపడం

- బీఆర్ఎస్ నాయకులు

గోదావరిఖని, ఫిబ్రవరి 10: కాంగ్రెస్ నాయకుల బెదిరింపులకు భయపడమని, ప్రజలకు అండగా ఉంటామని బీఆర్ఎస్ నాయకులు పేర్కొనారు. సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో వారు విలేకరులతో మాట్లాడారు. అభివృద్ధికి తాము ఎప్పుడు అడ్డు కాదని, ఆరు నెలల క్రితం ఎన్టీపీసీలో చిరు వ్యాపారులను రోడ్డున పడేశారన్నారు. తాజాగా ఓల్డ్ అశోక్ టాకీస్ నేలమట్టంతో 14షటర్ల దుకాణాదారులు రోడ్డెక్కి మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు వారి బాధను విన్నవించారని తెలిపారు. బాధితులకు అండగా ఉంటే చోటమోటా కాంగ్రెస్ లీడర్లు ఇష్టానురంగా మాట్లాడటం సరికాదన్నారు. చిరు వ్యాపారులకు ఆర్థికంగా జరుగుతున్న నష్టాన్ని పూరించాల్సిందిపోయి మాజీ ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. మాజీ కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి, నాయకులు నీరటి శ్రీనివాస్, అచ్చె వేణు, మెతుకు దేవరాజ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, జాకుల తిరుపతి, తిమోతి, శ్రావణ్, స్వప్న, రమేశ్, సత్తు శ్రీనివాస్ ఉన్నారు.

మేళాను సద్వినియోగం చేసుకోండి

పెద్దపల్లి, ఫిబ్రవరి10: పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న రెవెన్యూ, ట్రేడ్ లైసెన్స్, ఎల్ఆర్ఎస్ మేళాను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ కోరారు. ఈనెల 10 నుంచి 25 వరకు 15 రోజుల పాటు మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం సయ్యద్ మీర్ అనే వ్యక్తి తన ప్లాట్ క్రమబద్ధీకరణకు ఎల్ఆర్ఎస్ ఫీజు రూ. 24,419 చెల్లించారు. ఈమేరకు అతనికి ప్రొసీడింగ్ కాపీ అందజేశామని కమిషనర్ చెప్పారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది శ్రీకర్, సంధ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాల కట్టడికి ప్రత్యేక చర్యలు

- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్
- సైబర్ వారియర్ సిబ్బందికి అవగాహన

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 10: సైబర్ నేరాల కట్టడికి సైబర్ వారియర్‌తో ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం కమిషనరేట్ పరిధిలోని సైబర్ వారియర్ సిబ్బందితో సమావేశం నిరవ్హించారు. ఈ సందర్భంగా సీపీ పాల్గొని మాట్లాడారు. సైబర్ నేరాల కట్టడికి తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో తీసుకున్న ఆదేశాల మేరకు కమిషనరేట్ పరిధిలోని ప్రతి పోలీస్టేషన్‌లో ఉన్న సైబర్ వారియర్ సిబ్బందికి పోలీస్టేషన్‌లో నమోదయ్యే సైబర్ నేరాల దర్యాప్తునకు తీసుకోవాల్సిన చర్యలపై సీపీ అవగాహన కల్పించారు. సైబర్ నేరస్తుల చేతిలో మోసపోయిన బాధితులు వెంటనే ఫోన్ కాల్‌తో సైబర్ వారియర్స్ సిబ్బంది అందుబాటులో వస్తారన్నారు. సైబర్ వారియర్స్ 1930 ఫోన్‌లో ఫిర్యాదులను స్వీకరించనున్నట్లు తెలిపారు. ఇక్కడ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజు, స్పెషల్ బ్రాంచీ ఏసీపీ రాఘవేంద్రరావు, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, సిబ్బంది చిరంజీవి, నరేశ్, కోటేశ్, సైబర్ వారియర్స్ తదితరులు ఉన్నారు.

మంచి నీటి సరఫరా నిలిపివేత

పెద్దపల్లి, ఫిబ్రవరి10: పెద్దపల్లి పట్టణం 6,7,8 వార్డులలో మంగళవారం మంచి నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఆకులు వెంకటేశ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కునారం రోడ్, నందన గార్డెన్ ఎదురుగా ఉన్న మిషన్ భగీరథ మెయిన్ పైపు లైన్ లీకేజీ మరమ్మతుల కారణంగా 6, 7, 8 వార్డులలో మంచినీటి సరఫరా ఉండదని తెలిపారు. సదరు వార్డుల ప్రజల గమనించి సహకరించాలని కోరారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, శ్రీ మేడగోని శ్రీనివాస్, తండ్రిపేరు. వెంకటి, వయస్సు 47 సం॥లు, వృత్తి: వ్యాపారము, ఇం.నెం. 6-60, గ్రా॥, మం॥ మంథని, జిల్లా॥ పెద్దపల్లి, ఆధార్ నెం: 6027 6393 7238, షెడ్యూలు: రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, సబ్ జిల్లా మంథని, రెవెన్యూ మండలం/మండల పరిషత్ మంథని, పురపాలక సంఘం మంథని, రెవెన్యూ గ్రామము మంథని, కోడ్ నెం. 026, గ్రామములోని గ్రామపంచాయితి రోడ్డులోని ఎ.సి.సి. ఇల్లు, ఇంటి నెం. 5-100001, అసెస్‌మెంట్ నెం. 5-100001, ఎ.సి.సి. కట్టబడిన విస్తీర్ణం 417.49 చ॥ఫీట్లు సరియగు 46.38 చ.గజాలు, ఖాళీ స్థలం విస్తీర్ణం 166.15 చ॥ఫీట్లు సరియగు 17.78 చ॥గజాలు మొత్తం స్థల విస్తీర్ణము 1289.61 చ॥ఫీట్లు సరియగు 143.29 చ॥గజాలు, లో కల ఈ హద్దులు.

తూర్పు: కోంద్ర శ్రీనివాస్ గారి ఇల్లు
పడమర: మున్సిపల్ రోడ్డు
ఉత్తరం: మున్సిపల్ రోడ్డు
దక్షిణం: జి.పి. గెస్ట్‌హౌస్ మరియు స్వర్ణకార సంఘం భవనము

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్, బ్రాంచ్ మంథని వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వానిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED

PASSPORT LOST

★ I Yelle Sai Sumanth S/o. Janardhan, H.No. 2-77/4, Sairam nagar Road, No. 6, Seetharampur, Kothapally Mandal, Karimnagar Dist. My Pass Port No. U7385331 Lost at Xerox Shop in Seetharampur Chowrastha any one Find Please Call Me : 8328249424
NTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

సకాలంలో కొత్త విద్యుత్ సర్వీసులు

పెద్దపల్లి, ఫిబ్రవరి10: వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌తో పాటు ఉత్తమమైన సేవలు అందించడంలో భాగంగా సకాలంలో కొత్త విద్యుత్ సర్వీసుల మంజూరు చేస్తున్నామని విద్యుత్ శాఖ పెద్దపల్లి ఎస్ఈ కంకటి మాధవరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిపార్ట్‌మెంట్ నిబంధనలకు లోబడి కొత్త సర్వీసుల మంజూరుకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తుకు జతపరచకుంటే వినియోగదారుడికి మెస్సెజ్ చేస్తున్నట్లు తెలిపారు. అప్లికేషన్ స్థితిని తెలుసుకోవడానికి ట్రాకింగ్ వెసులుబాటు కల్పించామని పేర్కొన్నారు. మరింత సమాచారం, సందేహాల నివృత్తి కోసం 1912 కి ఫోన్ చేసుకోవచ్చని తెలిపారు. కొత్త విద్యుత్ సర్వీసుల మంజూరు వేగవంతంగా, సులభతరంగా చేస్తున్నామని పేర్కొన్నారు .

సింగరేణి డైరెక్టర్లుగా సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు

గోదావరిఖని, ఫిబ్రవరి 10: సింగరేణి సంస్థ డైరెక్టర్లుగా శ్రీరాంపూర్ జీఎం ఎల్వీ సూర్యనారాయణ, అడ్రియాల జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. సోమవారం హైదరాబాద్‌లో జరిగిన ఇంటర్వ్యూలలో పదిమంది అధికారులు డైరెక్టర్ పోస్టులకు పోటీపడగా వీరికి అవకాశం లభించింది. శ్రీరాంపూర్ జీఎం ఎల్వీ సూర్యనారాయణ డైరెక్టర్ ప్రాజెక్టు ప్లానింగ్‌గా, మరో జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు డైరెక్టర్ ఆపరేషన్‌గా ప్రమోషన్ సాధించారు.

డైరెక్టర్లకు శుభాకాంక్షలు..

సింగరేణి నూతన డైరెక్టర్లుగా నియమితులైన ఎల్వీ సూర్యనారాయణ, కొప్పుల వెంకటేశ్వర్లుకు రాష్ట్ర కనీస వేతన సలహామండలి చైర్మన్, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.

యథావిధిగా భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్

పెద్దపల్లి/ఓదెల/జ్యోతినగర్, ఫిబ్రవరి10: యథావిధిగా భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్‌ను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది. ఖమ్మం రైల్వే స్టేషన్ సమీపంలో నడుస్తున్న నాన్ ఇంటర్ లాకింగ్ పనుల దృష్ట్యా సికింద్రాబాద్ – సిర్పూర్ కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్ల మధ్య ప్రతి రోజు నడిచే భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్‌ను దక్షిణ మధ్య రైల్వే అధికారులు సోమవారం రద్దు విషయం తెలిసిందే. పేద, మధ్య తరగతి ప్రయాణికుల ఒత్తిడి మేరకు ఎట్టకేలకు మంగళవారం నుంచి భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్‌ను రన్ చేస్తామని దక్షిణ మధ్య రైల్వే అధికారులు వెల్లడించారు.

ఓసీపీ-3 తనిఖీ

యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 10: సింగరేణి ఆర్జీ–2 ఓసీపీ–3 ప్రాజెక్టును భద్రతా బృందం సోమవారం తనిఖీ చేసింది. ప్రాజెక్టు అధికారులకు రక్షణ పరమైన సలహాలు, సూచనలు చేశారు. బొగ్గు ఉత్పత్తి కోసం తీసుకుంటున్న రక్షణ చర్యలను స్వయంగా పరిశీలించారు. గనుల్లో ప్రమాదాలను పూర్తిగా అరికట్టి రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి ప్రాధాన్యత ఇవ్వాలని పలు సూచనలు చేశారు. కాగా, రక్షణ బృందంలో కే చంద్రశేఖర్, పీ.శ్రీనివాస్, శైలేంద్రకుమార్, సమ్మయ్య ఉన్నారు. ప్రాజెక్టుఅధికారి మధు సూదన్, రక్షణ అధికారి సంతోష్‌కుమార్, మేనేజర్ భరత్ కుమార్, సర్వే అధికారి నర్సింగరావు, శంభునాథ్ పాండే ఉన్నారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

జూలపల్లి, ఫిబ్రవరి 10 : జూలపల్లిలోని సర్కారు దవాఖానలో మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి సోమవారం పంచాయతీ కార్యదర్శులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వేసవి కాలంలో ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లో ఎండ దెబ్బ తగలకుండా ముందస్తు జాగ్రత్తలు వివరించారు. ఎండ తీవ్రత తట్టుకోడానికి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఇక్కడ ఎంపీవో అనిల్‌రెడ్డి, ఏపీవో సదానందం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అర్చకుడిపై దాడి హేయమైన చర్య

సుల్తానాబాద్‌రూరల్, ఫిబ్రవరి 10: హైదరాబాద్‌లోని చిలుకూరు బాలాజీ ఆలమ అర్చకుడు రంగరాజన్‌పై దాడి హేయమైన చర్య అని శ్రీ వైష్ణవ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కాండూరి వాసు సోమవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చూడాలని సంబంధిత అధికారులను కోరారు.

ర్యాలీగా వస్తున్న దళిత బంధు లబ్ధిదారులు

దళిత బంధుకు ఇవ్వక పోతే ఉద్యమిస్తాం

మంథని, ఫిబ్రవరి 10: రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు ఇవ్వకుంటే మం చేస్తామని దళిత బంధు రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు కోయిల మహేశ్ హెచ్చరించారు. లబ్ధిదారులకు దళిత బంధును విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక రేణుకా ఎల్లమ్మ దేవాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు దళిత బంధు బాధితులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు కోయిల మహేశ్ మాట్లాడారు. 10,338 మంది రెండో విడుత లబ్ధిదారులంతా 13 నెలలుగా శాంతియుతంగా పోరాటం చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోక పోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 22 నుంచి 25 నియోజకవర్గాల్లోని కలెక్టర్ల ఖాతాల్లోకి దళిత బంధు డబ్బులు జమ అయినప్పటికీ దళితులకు కేటాయించక పోవడం దారుణమన్నారు. కేవలం ఓట్ల సమయంలో మాత్రమే వాడుకొని అధికారంలోకి వచ్చాక దళితులను విస్మరించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు దళిత బంధు ఇవ్వక పోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో దాని ప్రభావాన్ని ఖచ్చితంగా చూపిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ దళిత బంధు లబ్ధిదారులకు విడుదల చేయక పోతే మంథని నుంచే ఉద్యమం ప్రారంభమవుతుందన్నారు. రాష్ట్ర కమిటీ కో–ఆర్డినేటర్ రమేశ్, బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు తగరం శంకర్‌లాల్, నాయకులు ఆరెపల్లి కుమార్, మంథని లక్ష్మణ్, ఉట్ల శ్రీనివాస్, శంకర్, రాములు, రాజబాపు ఉన్నారు.

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పతకాలు

పతకాలతో క్రీడాకారులు

జ్యోతినగర్, ఫిబ్రవరి 10: వరంగల్ జిల్లా నర్సంపేటలో ఆదివారం జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో గోదావరిఖనికి చెందిన జపాన్ షిటోరియో కరాటే అకాడమీ క్రీడాకారులు ప్రతిభ చూపి పతకాలు సాధించారు. బ్లాక్‌బెల్ట్ విభాగంలో గ్రాండ్ ఛాంపియన్‌షిప్ విజేతగా ముక్తిశ్రీ, వివిధ విభాగాల్లో హేమలత మహాజి, ఎం ముక్తిశ్రీ, స్నేహ సుల్తానాతో పాటు 20 మందికి పైగా పతకాలు సాధించారు. విజేతలను కోచ్ శ్రీనివాస్, జపాన్ షిటోరియో కరాటే స్కూల్ సెక్రటరీ ఎం రమేశ్, సీనియర్ ఇన్‌స్పెక్టర్లు ఎస్ శ్రీనివాస్, శ్రావణ్‌కుమార్, నిదిశ్‌కుమార్, రోహిత్‌కుమార్, సంజన, శుభశ్రీ, అభిజ్ఞ, స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ గణేశ్‌రాజ్, స్పందన క్లబ్ సెక్రటరీ వీరవిహార్‌తో పాటు చిరంజీవి ఆదిత్య, వంశీకృష్ణ అభినందించారు.

గుండెపోటుతో బీఆర్ఎస్ నాయకుడి మృతి

ఎలిగేడు, ఫిబ్రవరి 10 : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కవ్వంపెల్లి అనిల్ ఆదివారం గుండెపోటుతో మరణించాడు.విషయం తెలుసుకున్న పెద్దపెల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆయన మృత దేహంపై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పార్టీ అభివృద్ధికి అనిల్ చేసిన సేవలు మరువలేనివని గుర్తు చేసుకున్నారు. న్నారు. మాజీ ఎంపీపీ, ప్రవంతిమోహన్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి,కాపెల్లి బాపయ్య, పోచాలు, వినోద్, రాజేశ్, అజయ్ ఉన్నారు.

వేధిస్తే నిర్భయంగా ఫిర్యాదు చేయాలి

పెద్దపల్లి కమాన్, ఫిబ్రవరి 10 : మహిళలు, విద్యార్థినులు ఎవరైనా ఆకతాయిలు వేధిస్తే, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని షీ టీం సభ్యురాలు స్నేహలత సూచించారు. సోమవారం పెద్దపల్లి రైజింగ్ సైన్స్ స్కూల్‌లో షీ టీఎం ఇన్‌చార్జి హెచ్ ఎం లావణ్య ఆధ్వర్యంలో మహిళల, భద్రత, ఆన్‌లైన్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలకు ఏమైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే హెల్ప్‌లైన్ నెంబర్ 6303923700 ను సంప్రదించాలన్నారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల వలలో పడి డబ్బులు పొగొట్టుకున్నట్లయితే, వెంటనే 1930 నెంబర్‌కు కాల్ చేసి సమాచారం ఇస్తే, డబ్బులు రికవరీ అయ్యేందుకు ఆస్కారం ఉందన్నారు. కరస్పాండెంట్ సయ్యిద్ అహ్మద్, హెచ్ఎం హకీమ్ ఖాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వృద్ధుడి ఆత్మహత్య

ఓదెల, ఫిబ్రవరి 10: ఓదెల గ్రామానికి చెందిన పేరం రామయ్య(62) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు పొత్కపల్లి ఎస్ఐ రమేశ్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. రామయ్యకు 20 ఏండ్ల క్రితం ఊపిరితిత్తుల ఆపరేషన్ జరిగింది. అప్పటి నుంచి ఛాతి, కడుపులో నొప్పి వస్తుండడంతో తాళలేకపోతున్నాడు. దీంతో జీవితం మీద విరక్తి చెంది ఆదివారం రాత్రి ఇంట్లో పురుగుల మందు తాగాడు. చికిత్స కోసం కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం కు తరలించారు. అక్కడ చికిత్స చేయిస్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య కొమురక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

మియ్యాపూర్‌లో..

సుల్తానాబాద్‌రూరల్, ఫిబ్రవరి 10: మియ్యాపూర్ గ్రామానికి చెందిన గండి వీరేశం (68) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఉలా ఉన్నాయి. గ్రామానికి చెందిన విరేశం ఈ నెల 6న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఈ నెల 8న కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. కుటంబ సభ్యులు, పోలీసులు అతని ఆచూకీ కోసం గాలించారు. సోమవారం గ్రామ శివారులోని ఎల్లమ్మతాటి వనంలో దుర్వాసన రావడంతో గ్రామస్తులు లోపలికి వెళ్లి చూసే సరికి ఓ చెట్టుకు ఉరి వేసుకుని కనిపించాడు. వెంటనే కుటంబ సభ్యులు, పోలీసులకు సమాచారం అందించారు. పెద్ద కొడుకు గండి సదయ్య, పెద్ద కోడలు గండి సుజాత ఇంటి నుంచి వెళ్లి పోవాలని తిట్టడంతోనే మనస్థాపనికి గురై తన భర్త మృతి చెందాడని భార్య సుగుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పరామర్శ

ముత్తారం, ఫిబ్రవరి 10: అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మండల రాయమల్లు అనారోగ్యంతో కరీంనగర్ లోని సుర భి హస్పటల్‌లో చికిత్స పొందుతున్నాడు. మంథని మాజీ ఎమ్మేల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఇక్కడ బీఆర్ ఎస్ నాయకులు ఉన్నారు.

ఆటో ధ్వంసం

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 10: నిత్యం రోగుల తాకిడితో రద్దీగా ఉండే గోదావరిఖని ప్రభుత్వ దవాఖానలో సోమవారం విద్యుత్ స్తంభం పడి ఆటో ధ్వంసమైంది. దవాఖాన ఆవరణలో జరుగుతున్న భవన నిర్మాణ పనులకు కాంక్రీట్ మిల్లర్‌ను తీసుకువచ్చే క్రమంలో ప్రధానరోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని మిల్లర్ ఢీకొట్టింది. దీంతో స్తంభం విరిగి ఆటోపై పడింది. డ్రైవర్ ఆటోలో లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనతో దవాఖానలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

నియామకం

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 10: తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం మండల అధ్యక్షుడిగా పెద్దబొంకూర్‌కు చెందిన కలవేన రవిని నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్‌నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సోమవారం సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్ రవికి నియామక పత్రం అందజేశారు.

నిస్వార్థ సేవలు అందించాలి

భోజనం వడ్డిస్తున్న మాజీ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, రఘ